# చంద్రబాబు పాలనలో మైనారిటీలకు రక్షణ లేదు



**తాడేపల్లి లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మైనారిటీ విభాగం సమావేశం**

**అనంతపురం,జూన్06.అక్షర టైమ్స్:** పేదలైన ముస్లింల ఆర్థిక పరిస్థితిని ఆసరాగా చేసుకుని మోసపు హామీలు గుప్పించి ఓటేయించుకున్న చంద్రబాబు, అధికారం లోకి వచ్చాక ఏ ఒక్కటీ నెరవేర్చకుండా వెన్నుపోటు పొడిచాడని వైయస్సార్సీపీ మైనారిటీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మైనారిటీ విభాగం రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఎన్నికల్లో హామీలు ఇవ్వడం, అధికారంలోకి వచ్చాక మోసం చేయడం చంద్రబాబుకి అలవాటైపోయిందని మండిపడ్డారు. కూటమి పాలనలో మైనారిటీలకు ప్రోత్సాహం, గౌరవం మాత్రమే కాకుండా కనీసం రక్షణ కూడా కరువైందని ధ్వజమెత్తారు. దివంగత వైయస్సార్ తర్వాత మైనారిటీల పక్షాన నిలబడి రాజకీయంగా ప్రోత్సహించిన ఘనత వైయస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రస్తుతం ఎస్ఐఆర్ పేరుతో జరుగుతున్న ఓటర్ లిస్టు సవరణ విషయంలో మైనారిటీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఓటు విషయంలోనూ జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా సజ్జల రామకృష్ణ రెడ్డి, అప్పి రెడ్డి లను అనంతపురం మాజీ మేయర్ వసీం సలీం, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గౌస్ బేగ్, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు మొఘల్ సైపుల్లా బేగ్, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శులు వేముల నదీమ్, రహంతుల్లా కలిసి సన్మానించారు.



www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా /శ్రీ సత్యసాయి జిల్లా

# నీట్ పరీక్షా లీకేజ్ కు నైతిక బాధ్యత వహిస్తూ

**కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి**

**- 28 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం**

**- ఎన్ టీ ఏ ఏజెన్సీని తక్షణమే రద్దు చేయాలి**

**- ఏఐఎసఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి**


**- ఏఐఎసఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన**

**అనంతపురం,జూన్06.అక్షర టైమ్స్:** దేశవ్యాప్తంగా మే 4వ తేదీన జరిగిన నీట్ ప్రవేశ పరీక్షలలో 28 లక్షలకు పైగా రాశారని, పేపర్ లీకేజ్ జరిగిందని.. పరీక్షను రద్దు చేయడం జరిగిందని, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ రాజీనామా చేయాలని ఏఐఎసఎఫ్ జాతీయ సమితి పిలుపులో భాగంగా అనంతపురం నగరంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎసఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా పేద, మధ్య తరగతి విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని మండిపడ్డారు. దాదాపు 28 లక్షల మంది విద్యార్థులకు పైగా ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల విద్యను పూర్తి చేసుకొని నీట్ ప్రవేశ పరీక్ష ప్రిపేర్ అయ్యి మరి కొంత మంది విద్యార్థులు లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొని పరీక్ష రాస్తే ఇప్పుడు పరీక్ష




పేపర్ లీకేజ్ అయిందని, నీటి పరీక్షను రద్దు చేయడం జరిగిందన్నారు. నీటి ప్రవేశ పరీక్షకు విద్యార్థులు అప్లై చేసుకుని చాలా రోజుల నుంచి ప్రిపేర్ అయ్యి వివిధ జిల్లాల నుంచి వివిధ జిల్లాలకు పోయి పరీక్ష రాస్తే.. పేపర్ లీకేజ్ అయిందని రద్దు చేశారన్నారు. విద్యార్థుల సమయాన్ని కేంద్ర ప్రభుత్వం వృధా చేయడమే కాకుండా వారి ఆశలను పోయేవిధంగా చేసిందని మండిపడ్డారు. గత సంవత్సరం కూడా ఇదే తరహాలో హర్యానా బీహార్ రాష్ట్రాలలో నీట్ పరీక్ష పేపర్ను 30 లక్షల నుంచి 50 లక్షల రూపాయల వరకు అమ్ముకొని లీకేజ్ చేశారని గుర్తు చేశారు. ఈ సంవత్సరం కూడా అదే తరహాలోనే డబ్బులకు నీట్ పేపర్ను అమ్ముతున్నారని మండిపడ్డారు. చాలా మంది విద్యార్థులు బాగా చదువుకొని నీట్ ప్రవేశ పరీక్షలో సీటు కొట్టాలన్న ఆశతో పరీక్ష రాస్తే కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పేపర్ ను లీకేజ్ చేయడం జరిగిందన్నారు. దీంతో విద్యార్థుల జీవితాలు తీవ్రంగా నష్టపోతాయని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్ టీ ఏ ఏజెన్సీ ద్వారా నీటి ప్రవేశ పరీక్షను కేంద్ర ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాల నుంచి నిర్వహిస్తోందని, ఈ కొన్ని సంవత్సరాలలోనే రెండుసార్లు లీకేజ్ కావడం కేంద్ర ప్రభుత్వం నీటి ప్రవేశ పరీక్షపై ఎంత శ్రద్ధ చూపిస్తుందో అర్థం చేసుకోవాలన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి నీటి ప్రవేశ పరీక్ష లీకేజ్ ఘటనపై ఇది రెండవసారి జరగడం, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఎన్ టీ ఏ ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎసఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, నగర అధ్యక్షులు మంజునాథ్, జిల్లా సహాయ కార్యదర్శి చందు, నగర నాయకులు హరికృష్ణ, తేజ, సుశ్రుత్, రాజు, బాషా, యశ్వంత్, కార్తీక్, ఉమేష్, బబ్లు, సురేష్, బ్రహ్మ, స్వామి, నరేష్, సాయి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్నహోబిలంలో వైభవంగా మాస పూజ మహోత్సవం



**ఉరవకొండ,జూన్06.అక్షర టైమ్స్:** జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మాస పూజ మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మరథోత్సవం అనంతరం నిర్వహించే ఈ ప్రత్యేక మాస పూజ కార్యక్రమాన్ని ఆలయ అధికారులు, అర్చకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం వేళ స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు ఘనంగా నిర్వహించి ప్రత్యేక పూజలు, అర్చనలు చేపట్టారు. వేద మంత్రోచ్చారణల నడుమ జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం పొందారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఉత్సవమూర్తులను ప్రత్యేక పూలతో సుందరంగా అలంకరించి పల్లకిపై కొలువుదీర్చారు. భాజా భజంత్రీలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణంలో వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. స్వామివారి పల్లకి సేవను తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. భక్తులు గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రేగటి నాగరాజు, కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్‌-2026లో శ్రీచైతన్య విద్యార్థుల ఘన విజయం

**ఎయిర్ 62, 92తోపాటు వందలోపు రెండు ర్యాంకులు, వెయ్యిలోపు నాలుగు ర్యాంకులు, ఎసఎస్‌సీలో 597 మార్కులతో మెరిసిన విద్యార్థులు**

**అనంతపురం,జూన్06.అక్షర టైమ్స్:** టీవల విడుదలైన జేఈఈ అడ్వాన్స్-2026 ఫలితాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థల అనంతపురం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. విద్యార్థి కొణంకి సమిత్ చౌదరి అఖిల భారత స్థాయిలో 62వ ర్యాంకు (ఎయిర్-62) సాధించగా, మరో విద్యార్థి అభిషేక్ కాంత్ 92వ ర్యాంకు (ఎయిర్-92) సాధించి సంస్థకు, అనంతపురం జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. అంతేకాకుండా శ్రీ చైతన్య అనంతపురం విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్-2026లో అఖిల భారత స్థాయిలో 100లోపు 2 ర్యాంకులు, 1000లోపు 4 ర్యాంకులు సాధించి తమ ప్రతిభను దేశవ్యాప్తంగా చాటుకున్నారు. ఇక ఇటీవల విడుదలైన ఆంధ్రప్రదేశ్ పదవ తరగతి ఫలితాలలో కూడా శ్రీ చైతన్య విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. రాగసాయి, ఆర్యేంద్ర, శ్రేష్ఠ, శ్రీజ 600కు 597 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలను నమోదు చేసి సంస్థకు విశేష కీర్తి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఐఐటీ ర్యాంకర్లు, ఎసఎస్సీ టాప్ ర్యాంకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి.. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యార్థులు సాధించిన జాతీయ, రాష్ట్రస్థాయి విజయాలను అభినందించిన కలెక్టర్.. యువత లక్ష్యసాధనకు కృషి, క్రమశిక్షణ, అంకితభావం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి జిల్లా, రాష్ట్రం, దేశానికి మంచి పేరు తీసుకురావాలని





ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, శ్రీచైతన్య ప్రతినిధుల బృందం జిల్లా పోలీసు అధికారి జగదీష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. జేఈఈ అడ్వాన్స్, ఎసఎస్సీ ఫలితాలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. విజయానికి ప్రత్యామ్నాయం కృషి మాత్రమేనని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల విజయాల వెనుక తల్లిదండ్రుల నమ్మకం, అధ్యాపకుల అంకితభావం, విద్యార్థుల క్రమశిక్షణ, శ్రీ చైతన్య విద్యాసంస్థల శాస్త్రీయ బోధనా విధానం ప్రధాన కారణాలని తెలిపారు. భవిష్యత్తులో కూడా జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులను తీర్చిదిద్దేందుకు సంస్థ నిరంతరం



కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు సమీనా ఖాన్, విశ్వనాథ్, నరేష్, వెంకటేష్, కోఆర్డినేటర్లు రాధాకృష్ణ నాయుడు, తిరుమలేశ్వర్ రెడ్డి, ఇర్షాద్ అహ్మద్, నాగభూషణం, డీన్లు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, ఇతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**- ప్రజలకు మరింత చేరువగా పాలన**

**- పిజిఆర్ఎస్ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ధర్మవరం,జూన్06.అక్షర టైమ్స్:** ధర్మవరం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (గ్రా+=వా) కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, పాల్గొననున్నారని మంత్రి కార్యాలయం వెల్లడించింది. ప్రజలకు సంబంధించిన సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (గ్రా+=వా) కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపింది. ప్రజలకు ఎదురవుతున్న వివిధ సమస్యలు, అభ్యర్థనలు, వినతులను స్వయంగా స్వీకరించి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కార దిశగా చర్యలు తీసుకునే ప్రక్రియలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతోందని పేర్కొంది. ధర్మవరం నియోజకవర్గ ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతులు లేదా ఇతర సమస్యలకు సంబంధించిన వినతులు, ఫిర్యాదులతో కార్యక్రమానికి హాజరుకావచ్చని తెలిపింది. ప్రజల సమస్యల పరిష్కారంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ పాలనను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా చర్యలు కొనసాగిస్తున్నారని వివరించింది. ఈ సందర్భంగా ప్రజలు అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలను నేరుగా మంత్రి దృష్టికి తీసుకురావాలని మంత్రి కార్యాలయం కోరింది.



# డంపింగ్ యార్డ్ చెత్తకు శాశ్వత పరిష్కారం

**- రూ.13 కోట్లతో పారిశుద్ధ్య విప్లవం**

**రాయదుర్గం,జూన్06.అక్షర టైమ్స్:** డంపింగ్ యార్డు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు.రాయదుర్గం పట్టణ పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం డంపింగ్ యార్డులో జరుగుతున్న చెత్త శుద్ధి, వ్యర్థాల నిర్వహణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పట్టణంలో దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్తకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోందన్నారు. డంపింగ్ యార్డులో సుమారు లక్ష మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయిందని, దానిని శాస్త్రీయ పద్ధతుల్లో శుద్ధి చేసి ఎరువుగా మార్చే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 40 వేల మెట్రిక్ టన్నుల చెత్తను ఎరువుగా మార్చగా, మరో 60 వేల మెట్రిక్ టన్నుల చెత్తను శుద్ధి చేయాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియ సెప్టెంబర్ నాటికి పూర్తవుతుందని అధికారులు తెలియజేశారని చెప్పారు. 1963లో రాయదుర్గం మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుంచి సుమారు 63 సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్తను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తొలిసారిగా పూర్తిస్థాయిలో శుభ్రపరుస్తుండటం సంతోషకరమన్నారు. ఈ చెత్త శుద్ధి కార్యక్రమం కోసం సుమారు రూ.8 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని వ్యక్తిగత మరుగుదొడ్ల నుంచి సేకరించే మలినాలను శాస్త్రీయ పద్ధతిలో శుద్ధి చేసే ప్రత్యేక యూనిట్‌ను రూ.2కోట్లతో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ప్రాసెసింగ్ చేసే ఆధునిక వ్యర్థాల నిర్వహణ యూనిట్‌ను మరో రూ.3 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేశామని వివరించారు.పట్టణ పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు సుమారు రూ.13 కోట్ల వ్యయంతో ఈ సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో పట్టణం నుంచి వచ్చే చెత్తతో పాటు వ్యక్తిగత మరుగుదొడ్ల మలినాలను కూడా ఇక్కడే శుద్ధి చేయడం ద్వారా రాయదుర్గాన్ని పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు



పరిశుభ్రత, ప్రజారోగ్యంపై ఉన్న నిబద్ధతకు ఇవే నిదర్శనమన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రతిరోజూ మున్సిపల్ కమిషనర్లతో సమీక్షలు నిర్వహిస్తూ చెత్త శుద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని ఈ కార్యక్రమాలు ప్రతిబింబిస్తున్నాయన్నారు. రాయదుర్గం ప్రజల తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మున్సిపల్ శాఖ



మంత్రి నారాయణ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిలకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి ,క్లస్టర్ ఇంఛార్జిలు, పోరాళ్ల పురుషోత్తం, ఇనాయత్, మాజీ చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ టశీకశాల హనుమంతు,కొండాపురం శ్రీనివాసులు,కురుబ ఎల్లప్ప,పోరాళ్ల ధనర్జున,ఖలందర్,బట్టి తిప్పస్వామి, మెకానిక్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు ఏఐ ట్రైనింగ్




**ఉరవకొండ,జూన్06.అక్షర టైమ్స్:** విడపనకల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ స్కూల్‌లో శనివారం అంగన్వాడీ కార్యకర్తలకు ప్రత్యేక ఏఐ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఎన్. శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించగా, అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నవచేతన కార్యక్రమంలో భాగంగా చిన్నారుల ఆరోగ్యం, మానసిక అభివృద్ధి, ప్రవర్తనా మార్పులు, అభివృద్ధి ఆలస్యాలను ముందస్తుగా గుర్తించే విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. పుట్టినప్పటి నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లల్లో కనిపించే వైకల్యాలు, అభివృద్ధి లోపాలు, మాట్లాడడంలో ఆలస్యం, వినికిడి సమస్యలు, ప్రవర్తనా మార్పులు వంటి అంశాలను ప్రారంభ దశలోనే గుర్తిస్తే వారికి తగిన వైద్య సేవలు, ప్రత్యేక శిక్షణ, చికిత్స అందించవచ్చని డాక్టర్ బి.ఎన్. శ్రీదేవి వివరించారు. ఈసీడీ స్క్రీనింగ్ ద్వారా చిన్నారుల భవిష్యత్తును మెరుగుపరచే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే అంగన్వాడీ కార్యకర్తలు పిల్లల ఆరోగ్య పరిస్థితులను సమీపంగా పరిశీలిస్తూ తల్లిదండ్రులకు సరైన సూచనలు ఇవ్వాలని సూచించారు. అలాగే చిన్నపిల్లలకు అధికంగా మొబైల్ ఫోన్లు ఇవ్వడం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. మొబైల్ వినియోగం కారణంగా పిల్లల్లో ఏకాగ్రత తగ్గడం, మాట్లాడే నైపుణ్యం ఆలస్యంగా అభివృద్ధి చెందడం, కంటి సమస్యలు, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు తలెత్తే అవకాశముందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలను మొబైల్‌కు దూరంగా ఉంచి ఆటలు, పాటాలు, సామాజిక కార్యకలాపాల వైపు ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా మండల ఎమ్మార్వో వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే ప్రారంభ దశలోనే ఆరోగ్య సమస్యలను గుర్తించడం ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న నవచేతన కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో విజయవంతం చేయడంలో అంగన్వాడీ కార్యకర్తల పాత్ర కీలకమని కొనియాడారు. డాక్టర్ పుష్ప మాట్లాడుతూ చిన్నారుల అభివృద్ధిపై ప్రతి అంగన్వాడీ కార్యకర్త ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఎన్. విజయకుమారి, పుష్పావతి, పద్మ పాల్గొని అంగన్వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. శిక్షణలో భాగంగా పిల్లల్లో అభివృద్ధి ఆలస్యాలను గుర్తించే పద్ధతులు, ఆరోగ్య పరీక్షల నిర్వహణ, తల్లిదండ్రులతో సమన్వయం, పోషకాహారం ప్రాముఖ్యత వంటి అంశాలపై వివరంగా చర్చించారు. కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణను ఆసక్తిగా వినిపించి తమ సందేహాలను నిపుణులను అడిగి నివృత్తి చేసుకున్నారు.

# హాకీ ట్రోఫీలను ఆవిష్కరించిన మంత్రి సత్య కుమార్ యాదవ



**ధర్మవరం,జూన్06.అక్షర టైమ్స్:** జూన్ 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ధర్మవరంలో జరగనున్న ధర్మాంబా హాకీ అసోసియేషన్ డైమండ్ జూబ్లీ ఉత్సవాలలో భాగంగా జరిగే 16వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్ విన్నర్స్, తృతీయ బహుమతి ట్రోఫీ లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆవిష్కరించారు జాతీయస్థాయి ఆటగాల్లను అందించిన ఘనత ధర్మవరం సొంతమని ఇక్కడ హాకీకి ప్రత్యేక స్థానం ఉందని అభినందిస్తూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్,హాకీ సత్య సాయి జిల్లా సెక్రెటరీ బి సూర్యప్రకాష్, హాకీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు గౌరీ ప్రసాద్, ట్రెజరర్ అంజన్న, జాయింట్ సెక్రెటరీ మారుతి కుమార్, సత్య సాయి జిల్లా హాకీ కోచ్ హుస్సేన్,డైరెక్టర్ కిరణ్ సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలకు 63 మంది ఎంపిక

- 47 మంది తదుపరి రౌండ్ కు ఎంపిక..

- ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్



**ధర్మవరం,జూన్06.అక్షర టైమ్స్:** పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డు శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల నందు శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల, నిర్మాణ్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ కారణం హర్షవర్ధన్, కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాబ్ మేళాలో 283 మంది అభ్యర్థులు పాల్గొన్నారని, ఈ జాబ్ మేళాలో మొత్తం 8 కంపెనీలు పాల్గొనగా 63 మంది అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు లభించాయని తెలిపారు. సజిలిటీ మరియు జెన్పాక్ట్ కంపెనీలకు 47 మంది అభ్యర్థులు తదుపరి రౌండ్ కొరకు ఎంపిక అయ్యారని, ఎంపికైన అభ్యర్థులకు 2.1 లక్షల నుండి 3.3 లక్షల వార్షిక వేతనం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ తెలిపారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల చైర్మన్ చిన్నప్పరెడ్డి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకున్న ప్రతి ఒక్క అభ్యర్థికి అభినందనలు తెలుపుతూ, ఉద్యోగ అవకాశాలు దక్కిన ప్రతి ఒక్కరికీ శుభాభినందనలు తెలిపారు. ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో టాప్ 5 ఎమెన్సీ కంపెనీలలో ఒకటైన జెన్పాక్ట్ లాంటి కంపెనీ రావటం అందులో తాము తదుపరి రౌండ్కు ఎంపిక కావటం మాకు చాలా ఆనందాన్ని కలిగిస్తున్నది అని, ఇందుకు కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు తెలిపారు. అనంతరం ఎన్నికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రమేష్, ప్లేస్మెంట్ సెల్ ఆఫీసర్ జయకృష్ణ, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ శ్రీనివాసులు ల,అకడమిక్ ఇన్చార్జి కృష్ణయ్య, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 9న రాష్ట్రవ్యాప్తంగా జరిగే రాస్తారోకోను జయప్రదం చేయండి: వామపక్షాలు




**పామిడి,జూన్06.అక్షర టైమ్స్:** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9 మంగళవారంన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రాస్తారోకో నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని స్థానిక సిపిఎం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా సిపిఐ సిపిఎం సీనియర్ నాయకులు కే.రహీం పి.అనిమిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెట్రోలు,డీజలు,నిత్యవసర వస్తువులు,సరుకులు, ఎరువులు, విద్యుత్ బిల్లులు, తదితర వాటిపై ధరలను పెంచి ప్రజలకు పెను బారమును మోపిందని, వావపక్షాలు పోరాటాల ద్వారా సాధించిన ఉపాధి హామీ పథకం పేరు మార్చి జీరామ్ జీ పేరును పెట్టాలన్న నిర్ణయాలను ఉపసంహరించుకోవాలన్నారు. మతతత్వపు విధానాలను, కార్పొరేట్ విధానాలను వదులుకోవాలని, కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర కూటమిప్రభుత్వం వత్తాసు పలుకుతున్న వైఖరిని తక్షణమే మానుకోవాలన్నారు. ఇప్పటికే ధరలపై ధరలు 4,5 సార్లు పెంచడంవల్ల పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాల ప్రజలు భరించలేకపోతున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. రాస్తారోకోలో రైతు సంఘాలు, వ్యవసాయ కార్మికులు,సీఐటియు, మహిళా సంఘాలు, ప్రజాసంఘాలు, హమాలి,డ్రైవర్ల, ఉపాధిహామికార్మికులు, అంగన్వాడి వర్కర్లు, వ్యవసాయ కార్మికులు, భవన కార్మికులు, రైతులు, ప్రజలు, ప్రభుత్వాలపై వ్యతిరేక భావాలు కలిగిన ప్రజలు తదితరులు పాల్గొని రాస్తారోకో కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కె రహీం,పి అనిమిరెడ్డి, గజ్జలదస్తగిరి,మల్లేష్ నాగరాజు చౌడప్ప, రాముడు,నరసింహులు కృష్ణారెడ్డి శివ భాష తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి వీరభద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా పరిగి వేణుగోపాల్ రావు

శుభాకాంక్షలు తెలుపుతున్న మిత్రులు, అభిమానులు



**హిందూపురం,జూన్06.అక్షర టైమ్స్:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయం చైర్మన్గా దివ్య ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పరిగి వేణుగోపాలరావు కు ఆలయ చైర్మన్ గా అధికారికంగా ప్రభుత్వ ఉత్తర్వులు రావడంతో ఆయన అభిమానులు మిత్రులు అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరింత సేవాభావం తో నాయకత్వం, సమాజ అభివృద్ధి పట్ల మీ అంకితభావం మరింత ఉన్నత స్థానాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నారు.

# వెట్టి చాకిరి విముక్తికి సమిష్టి కృషి అవసరం

- రెవిన్యూ డివిజనల్ అధికారి జి వసంత బాబు

- బానిస కార్మిక వ్యవస్థ నిర్మూలనపై బాండెడ్ లేబర్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం

- అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సత్యనారాయణ చౌదరి




**కళ్యాణదుర్గం.జూన్06.అక్షర టైమ్స్:** ఆర్డిఓ కార్యాలయం నందు బానిస కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఇందుకోసం చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కళ్యాణ దుర్గం ఆర్డీవో జీ వసంత బాబు పిలుపునిచ్చారు. శనివారం ఆర్డిఓ ఆఫీస్ కార్యాలయంలో బానిస కార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టం 1976 పై విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకుని అప్పుల పేరుతో వ్యక్తులను బలవంతంగా వెట్టిచాకిరి చేయించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు బాధితులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం రెవెన్యూ పోలీస్ మరియు కార్మిక శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు సమాజంలో ఇటువంటి అమానవీయ పోకడలను రూపుమాపేందుకు స్వచ్ఛంద సంస్థలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు బాధితులు ఎటువంటి భయం లేకుండా పోలీసులను సంప్రదించవచ్చు వారి వివరాలను గోపంగా ఉంచి న్యాయం చేస్తామని ఆర్డిఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ జి వసంత బాబు. డిఎస్పి రవిబాబు. ఇన్చార్జి డిఎల్డిఓ కొండన్న అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సత్యనారాయణ మరియు డివిజన్లోని అందరూ తహసిల్దారులు ఎంపీడీవోలు విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మోహన్ రామాంజనేయులు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జూన్ 9న దేశవ్యాప్తంగా జరుగు రాస్తారోకో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : సిపిఎం



**రాయదుర్గం,జూన్06.అక్షర టైమ్స్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వరుసగా నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుదలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉమ్మడి వామపక్ష పార్టీలు రాస్తారోకో కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని. రాయదుర్గంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగే ఈ రాస్తారోకో కార్యక్రమంలో ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మల్లికార్జున పిలుపునిచ్చారు. శనివారం పార్టీ నాయకులతో కలిసి పత్రిక పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ,మే నెలలో కేవలం 11 రోజుల్లో మోడీ ప్రభుత్వం నాలుగు సార్లు డీజిల్, పెట్రోల్ ధరలను పెంచి ప్రజల నడ్డి విరిచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మే 15న పెట్రోల్, డీజిల్ పై లీటర్కు రూ.3లు, మే 19న 90 పైసలు, 23న పెట్రోల్పై 87 పైసలు, డిజిల్పై 91 పైసలు, 25న పెట్రోల్పై 86 పైసలు, డీజిల్పై 83 పైసలు పెంచి దేశ ప్రజలపై భరించలేని భారాలను మోడీ ప్రభుత్వం మోపిందని ఈ భారాలను ప్రజలందరూ ఐక్యంగా తిప్పి కొట్టాలని కోరారు. వాణిజ్య గ్యాస్ ధరను భారీగా పెంచి చిన్న వ్యాపారుల జీవితాలను వీధుల్లోకి నెట్టిందని,ఇంతటితో ఈ భారల మోత ఆగిందనుకుంటే పొరపాటేనని లీటర్ పెట్రోల్, డిజిల్పై రూ.30 వరకూ పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని,మోడీ ప్రభుత్వం తన 12 సంవత్సరాల పాలనా వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఇరాన్పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని సాకుగా చూపి ప్రజలపై కోలుకోలేని విధంగా భారాలను మోపుతోందని, అమెరికా చెప్పు చేతుల్లో మనదేశ సార్వభౌమత్వాన్ని మోడీ ప్రభుత్వం తాకట్టు పెట్టిందని, మోడీ ప్రభుత్వానికి దేశ ప్రజల ప్రయోజనాల కంటే కార్పొరేట్ల ముఖ్యంగా ఆదానే అంబానీ లాంటి వారికి లాభాలను చేకూర్చేందుకు దేశ ప్రజలపై ఈ విధమైన భారాలను మోపటాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని మండిపడ్డారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెరగడం వల్ల వ్యవసాయ,పాడిపరిశ్రమ,చేతి వృత్తులు ముఖ్యంగా రవాణా రంగం తీవ్రంగా దివాలా తీస్తే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై ఇంత భారీ ఎత్తున భార్యలను మోపుతున్న ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్నటువంటి చంద్రబాబు ప్రభుత్వం మాత్రం కనీసం నోరెత్తి మాట్లాడుకపోవడం అంటే మోడీ ప్రభుత్వం వేసే భారాలను చంద్రబాబు ప్రభుత్వం కూడా స్వాగతిస్తున్నట్లు ప్రజలు గమనించాలని తెలిపారు. అందుకనే ఈ మోసగారి ప్రభుత్వాలైన బిజెపి కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర కూటమి ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డిజిల్ ధరలను ఉపసంహరించుకోవాలని జూన్ 9న రాష్ట్రవ్యాపితంగా వామపక్ష పార్టీలు రాస్తారోకో కార్యక్రమాలకు పిలుపునిచ్చాయని ఈ కార్యక్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా పాల్గొని ఈ రాస్తారోకో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగరాజు మరియు నాయకులు మధు తిమ్మరాజు అంజి రమేష్ శంకర్ అశోక్ మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కమిటీనా..? ఒక్కడి సామ్రాజ్యమా..?

- అక్రిడిటేషన్ కమిటీలో 'వన్ మ్యాన్ షో'

- ఆఫీసులో అడుగుపెడితే ఆదేశాలేనా..?

- జిల్లా అక్రిడిటేషన్ కమిటీలో ఎవరు ఈ వ్యక్తి ..?

- కమిటీ పేరుతో వ్యక్తిగత పెత్తనం..?

- అధికార కార్యాలయంలో అనధికార ఆదేశాలా..?

- ఒక్కడే నిర్ణయం.. ఒక్కడే న్యాయం.. ఒక్కడే వ్యవస్థా.. ఇదేనా అక్రిడేషన్ కమిటీ తీరు.?

**పుట్టపర్తి,జూన్06.అక్షర టైమ్స్:** శ్రీ సత్యసాయి జిల్లాలో అక్రిడిటేషన్ కమిటీ పనితీరుపై జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. అర్హతలు కలిగిన పలువురు జర్నలిస్టులకు ఇప్పటివరకు అక్రిడిటేషన్లు మంజూరు కాకపోవడంపై ఆవేదన వ్యక్తమవుతోంది. కమిటీ నిర్ణయాలు పారదర్శకంగా లేవని, మొత్తం ప్రక్రియ కొందరి ప్రభావంలో నడుస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అర్హతలు, అనుభవం, సంస్థల ప్రమాణాలను పక్కనపెట్టి ఎంపికలు జరుగుతున్నాయనే విమర్శలు జర్నలిస్టు వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.ఇప్పటికే పలు జిల్లాల్లో రెండో, మూడో దశ అక్రిడిటేషన్ సమావేశాలు పూర్తవగా, శ్రీ సత్యసాయి జిల్లాలో మాత్రం ప్రక్రియ ముందుకు సాగకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. నెలల తరబడి దరఖాస్తులు పెండింగ్లో ఉండటంతో జర్నలిస్టులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కమిటీ సమావేశాలు ఎందుకు నిర్వహించడం లేదనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అర్హులైన జర్నలిస్టులు ఎదురుచూస్తుండగా, ప్రక్రియలో స్పష్టత లేకపోవడం విమర్శలకు దారితీస్తోంది.జిల్లాలో పాత్రికేయుల హక్కులను పరిరక్షించాల్సిన వ్యవస్థే ఇప్పుడు వివాదాలకు కేంద్రంగా మారిందని కొందరు జర్నలిస్టులు అభిప్రాయపడుతున్నారు. అక్రిడిటేషన్ల మంజూరులో ఏ ప్రమాణాలు పాటిస్తున్నారో బహిరంగంగా వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. దరఖాస్తుల పరిశీలన, తిరస్కరణకు గల కారణాలు, ఎంపిక ప్రమాణాలపై పూర్తి వివరాలు వెల్లడిస్తేనే అనుమానాలకు తెరపడుతుందని చెబుతున్నారు.జిల్లా అక్రిడిటేషన్ కమిటీలో ఒకే వ్యక్తి ఆధిపత్యం కొనసాగుతోందన్న ఆరోపణలు జర్నలిస్టు వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. కమిటీలో పలువురు సభ్యులు ఉన్నప్పటికీ, నిర్ణయాలన్నీ ఒకే వ్యక్తి కనుసన్నల్లోనే జరుగుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. "నేను చెప్పిందే జరగాలి.. నేను నిర్ణయించినట్టే వ్యవహారం సాగాలి" అనే ధోరణితో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కమిటీ సభ్యుల అభిప్రాయాలు, అర్హత ప్రమాణాలు, నిబంధనలను పక్కనపెట్టి తన మాటే తుది నిర్ణయంగా మారుతోందని కొందరు జర్నలిస్టులు వాపోతున్నారు.అక్రిడిటేషన్ కమిటీ సమావేశాల నుంచి దరఖాస్తుల పరిశీలన వరకు ప్రతి అంశంలోనూ అదే వ్యక్తి జోక్యం అధికంగా ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తరచూ సంబంధిత కార్యాలయానికి వెళ్లి అధికారులతో సమావేశాలు నిర్వహించడం, నిర్ణయాలపై ప్రభావం చూపించడం, తన అభిప్రాయాలకు అనుగుణంగానే వ్యవహారం జరగాలని ఒత్తిడి తీసుకువస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కమిటీ అనేది సమిష్టి నిర్ణయాలు తీసుకునే వేదిక కావాల్సి ఉండగా, ప్రస్తుతం మాత్రం ఒకే వ్యక్తి కేంద్రంగా వ్యవహారం నడుస్తోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అర్హత కలిగిన జర్నలిస్టుల దరఖాస్తులు పెండింగ్లో ఉండగా, అక్రిడిటేషన్ ప్రక్రియ ఆలస్యం కావడానికి కూడా ఇదే కారణమని కొందరు పాత్రికేయులు




ఆరోపిస్తున్నారు. ఇతర జిల్లాల్లో రెండో, మూడో దశ సమావేశాలు పూర్తవుతుండగా, శ్రీ సత్యసాయి జిల్లాలో మాత్రం ప్రక్రియ ముందుకు సాగకపోవడంపై జర్నలిస్టులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కమిటీ నిర్ణయాలు పారదర్శకంగా ఉండాలని, వ్యక్తిగత ఆధిపత్యానికి తావు లేకుండా నిబంధనల ప్రకారం వ్యవహారం సాగాలని, ఈ అంశంపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సమీక్ష నిర్వహించాలని జర్నలిస్టు వర్గాలు కోరుతున్నాయి.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి

- పక్షపాతం జాప్యం లేకుండా ఎస్సీ ఎస్టీల విచారణ

- ఆర్డీవో వసంత బాబు డిఎస్పి రవి బాబు

**కళ్యాణదుర్గం,జూన్06.అక్షర టైమ్స్:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం. డివిజన్లో పెండింగ్లో ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించాలని ఆర్డీవో వసంత్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో జరిగిన ఎస్సీ ఎస్టీ సబ్ డివిజనల్ విజిలెన్స్ కమిటీ సమావేశానికి డిఎస్పి రవిబాబు ఇన్చార్జి డిఎల్డిఓ కొండన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పోలీస్ రెవెన్యూ విభాగాల సమన్వయంతో పనిచేసి ఎస్సీ ఎస్టీ వర్గాలపై నమోదైన కేసుల్లో ఆలస్యం కాకుండా సత్వర న్యాయం అందించాలన్నారు సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులు విష్పక్షపాతంగా విచారణ చేసి కేసులు నమోదు చేయాలన్నారు ఎఫ్ ఐ ఆర్ కాగానే బాధితులకు పరిహారం అందజేసేలా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు ఎస్సీ ఎస్టీలకు ఎక్కడ అన్యాయం జరిగిన అధికారుల దృష్టికి తీసుకురావాలని డివిఎంసి కమిటీ సభ్యులకు సూచించారు. మండలం డివిజన్ స్థాయిలో



ప్రతినెల క్రమం తప్పకుండా సివిల్ రైట్స్ డే నిర్వహించాలన్నారు. డీఎస్పీ రవిబాబు మాట్లాడుతూ ఎస్టి అట్రాసిటీ ప్రజలకు సంబంధించి ఎలాంటి పక్షపాతం జాప్యం లేకుండా విచారణ చేయడం జరుగుతుందన్నారు ఇందుకు సంబంధించి ఇప్పటికే అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు ఇప్పటికే నమోదైన అండర్ ట్రయల్ కేసులు వాటి పరిష్కారం కొరకు తీసుకోవలసిన చర్యలపై పోలీసులు మరియు డీవీఎంసీ సభ్యులతో సమీక్షించామన్నారు.. డివిఎంసి సభ్యులు మోహన్ మాట్లాడుతూ ఈ మూడు నెలలకాల వ్యవధిలో 9 అట్రాసిటీ కేసులనమోదు అయ్యాయని బాధితులకు 12 లక్షల 55 వేల రూపాయలు బాధితులు అకౌంట్లో జమ అయ్యాయని సివిల్ రైట్స్ డే ప్రతినెల ప్రతి మండలంలో సక్రమంగా జరుగుతున్నాయని తెలియజేశారు. సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ గ్రామాలలో మొహరం పండుగ సందర్భంగా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వసంత బాబు డిఎస్పి రవిబాబు ఏ ఎస్ డబ్ల్యూ ఓ రామ్మోహన్ ఇన్చార్జ్ డి ఎల్ డి ఓ కొండన్న ఇన్చార్జ్ ఎంపీడీవో రంగనాయకులు అన్ని మండలాల తాసిల్దారులు ఎంపీడీవోలు వివిధ శాఖల అధికారులు డివిఎంసి సభ్యులు మోహన్ రామాంజనేయులు కళ్యాణదుర్గం ఎంపిపి మారుతమ్మ జడ్పిటిసి గుడల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## పామిడిలో 12న శ్రీ రుక్మిణి పాండురంగస్వామి కళ్యాణ మహోత్సవం



**పామిడి,జూన్06.అక్షర టైమ్స్:** బావ సార క్షత్రియ డబ్బీదారు ఫిర్క వారి ఆధ్వర్యంలో ఈనెల 12 శుక్రవారంన నూతనంగా నిర్మించబడిన శ్రీరుక్మిణి పాండురంగస్వామి పెద్దవిఠోబా దేవాలయం నందు జరగబోవు శ్రీరుక్మిణి సమేత పాండురంగస్వామి మండలాభిషేక శుభలగ్న పత్రికను శ్రీభాగవత దురంధర అనుశీపల్లె భాస్కర స్వామి చేతుల మీదుగా ఆహ్వాన పత్రికను పూజ చేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యవర్గం,కమిటీ సభ్యులు, నాయకులు పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు





**పామిడి,జూన్06.అక్షర టైమ్స్:** మండల కేంద్రంలోని పామిడి గ్రంథాలయంలో నిర్వహించిన వారోత్సవాలలో భాగంగా వేసవిజ్ఞాన శిక్షణ తరగతులు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో తేజోష్ణ, ఎంఈఓ2 సత్యనారాయణ, పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రంథాలయాన్ని 1901లో హైదరాబాదులో కామరాజు లక్ష్మణరావు స్థాపించారని, రావి చెట్టు రంగారావు, మునగాల రాజానాయని, వెంకటరంగారావు ప్రధమంగా ఏర్పాటు చేశారన్నారు. గ్రంథాలయాలు అనేవి కేవలం పుస్తకాలు నిల్వలు కాదని, అవి ప్రజలకు జ్ఞాన మందిరాలన్నారు.చిన్నపాటి గ్రామం స్థాయి నుంచి ప్రపంచం స్థాయి వరకు ప్రయాణించాలంటే పత్రికలు పుస్తకాలు చదవడం ద్వారానే సాధ్యం అని ఆమె పేర్కొన్నారు. పిల్లలు వేసవి సెలవులను ఫలప్రదంగా ఉపయోగించుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. శిలబసు ద్వారా వచ్చే అనుభవం కొత్త నైపుణ్యాలు జీవితాన్ని మార్చే స్థాయికి తీసుకు వెళ్తాయి అన్నారు. ప్రతి పేపర్లను,బుక్కులను ఎంత చదివితే అంత జ్ఞానం విజ్ఞానం కలుగుతుందన్నారు.నాగరికతలో భాగంగా టచ్ సెల్లులో వచ్చాయని, వాటి వల్ల మంచి చెడు రెండు ఉన్నాయని, గంటలకొద్దు సెల్లును చూడకూడదని, అందువలన అనారోగ్యమేర్పడుతుందన్నారు. గ్రంథాలయ వారోత్సవ వేసవి విజ్ఞాన శిక్షణ తరగతుల యందు ప్రతిభ కనబరిచిన బాల బాలికలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తేజోష్ణ, విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, గ్రంథాలయ అధికారిని ఉజ్జనేశ్వరి, పంచాయతీ కార్యాలయం సూపరిండెట్ ఖాజా మహమ్మద్, గ్రంథాలయ కమిటీ సభ్యుడు లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను వ్యాపార వేత్తలుగా తయారు చేయటమే ప్రభుత్వ లక్ష్యం



**పామిడి,జూన్06.అక్షర టైమ్స్:** ఐకేపీ ఏపిఎం నల్లప్ప ఆధ్వర్యంలో మన డబ్బులు, మనలెక్కలు పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో మహిళలు బాల బాలికల భద్రతపై సీఐ శివశంకర్ నాయక్ మాట్లాడుతూ అవగాహన తెలిపారు. సభలో అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ రాధారాణి పేర్కొన్నారు.ఈసందర్భంగా అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ రాధారాణి మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీల్లో మోసాలకు అడ్డుకట్ట వేయటానికి, మహిళలకు డిజిటల్ సాధికారిత కల్పించటానికి ప్రభుత్వం మనడబ్బులు,మనలెక్కలు అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. పొదుపు రుణాలు, వడ్డీ లెక్కలను, డ్వాక్రా సంఘాలసభ్యులు నేరుగా మొబైల్ ద్వారానే తెలుసు కోవచ్చన్నారు గ్రూపుల్లో జరిగే నెలవారీ పొదుపులు, బ్యాంకు లింకేజీలు, స్త్రీ నిధి రుణాలు, అంతర్గత పొదుపుల వివరాలను, డిజిటల్ రూపంలో భద్రపరుస్తారని తెలియజేశారు. అనంతరం శ్రీసరస్వతీ విద్యామందిరం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకూ మహిళలు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి రవీంద్రబాబు,స్త్రీనిధి ఏజీఎం దయాసాగర్, సిఐ శివశంకర్ నాయక్, వ్యవసాయ సహకారసంఘం ఛైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్టుయార్డు మాజీ ఛైర్మెన్ కత్రిమల ప్రభాకరచౌదరి, నగరపంచాయతీ మాజీ ఛైర్మెన్ గౌసుపీర, అంజినాయక్, రాజేష్,డ్వాక్రాగ్రూపు సభ్యులు, ఈనారీ యానిమేటర్స్, సమాఖ్య అధ్యక్షురాల్లు, అకౌంటెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తాసిల్దార్ శుభాకాంక్షలు

తెలిపిన దేశం నాయకులు



**తాడిమర్రి,జూన్06.అక్షర టైమ్స్:** తాడిమర్రి నూతన తాసిల్దార్ గా శనివారం రెడ్డి లక్ష్మి బాధ్యతలు చేపట్టారు, ఇటీవల సత్యసాయిజిల్లా యాప్తంగా తాసిల్దార్ నియామకాలు జరిగాయి. కడప జిల్లా నుండి బదిలీవచ్చారు. తాసిల్దార్ కార్యాల సిబ్బంది నూతన తాసిల్దార్ కు ఘన స్వాగతం పలికారు, అలాగే పలువురు రాజకీయ నాయకులు రావడం జరిగింది. ఇందులో తెలుగుదేశం నాయకులు మల్లప్పగారి రామ్మోహన్ రెడ్డి. తాసిల్దార్ కు శాలవ కప్పి ఫ్లవర్ బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆశయాల మేరకు పేద ప్రజలకు న్యాయం జరిగేలా బాధ్యత నిర్వహించాలని తాసిల్దారును కోరారు తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తానన్నారు

## విద్యుదాఘాతం తో తండ్రి కొడుకుల మృతి పై విచారణ జరుపుట గురించి ఏ ఏ పీ బాబు వినతి



**రాయదుర్గం,జూన్06.అక్షర టైమ్స్:** అనంతపురం జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేస్తూ రాయదుర్గం నియోజక వర్గము, గుమ్మగట్ట మండలం పరిధిలోని సిరిగెదొడ్డి పంచాయతీ కరిసూరయ్య దొడ్డిలో విద్యుదాఘాతంతో రాయదుర్గం మండలం బొమ్మక్కపల్లి గ్రామానికి చెందిన బోర్ మెకానిక్ ఆనంద్ అతని కొడుకు తేజ 5 వ తేదీ శుక్రవారం మృతి చెందినారని ఈ ప్రమాద ఘటన స్థలాన్ని నేను స్వయంగా పరిశీలించినాను నా దృష్టికి వచ్చిన విషయము ఇలా ఉన్నాయి. ప్రమాదానికి ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ అధికారుల నిర్లక్ష్యము వల్ల జరిగిందని తెలుస్తుంది వారి పర్యవేక్షణలో ఈ పని జరుగలేదు కావున వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాల నీ జిల్లా ఎస్సీ ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ వెంకటరమణ బాబు వినతి పత్రంలో వివరించాడు. మరియు ఆర్థికముగా బలహీన వర్గాలకు చెందినవారైతే వారికి ప్రభుత్వ పరంగా లభించే నష్ట పరిహారముతో పాటు ఉద్యోగము లేదా గృహ వసతి కల్పించేలా చర్యలు చేపట్టాలి, ఇలాంటి ప్రమాదాలు మళ్ళీ పునరావృతం కాకుండా ఉండేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రమాదకరంగా ఉన్న ఇంటి విధ్యుత్ లైన్లను సరిచేయాలి అవసరమైతే భద్రత చర్యలు తీసుకోవాలి అధికారుల భాద్యత రహిత్యం వల్ల రెండు నిండు ప్రాణాలు బలికొందని ఒకే కుటుంబములో ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో ఆ కుటుంబము వీధిన పడిందని ఆ కుటుంబాన్ని అన్నీ రకాలుగా ప్రభుత్వము ఆదుకోవాలని విజ్ఞప్తి.కావున పూర్తి విచారణ జరిపి సంబందించిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కార్యాలయానికి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ప్రారంభమైన లంబోధర ప్రీమియర్ లీగ్ సీజన్-3



**ఉరవకొండ,జూన్06.అక్షర టైమ్స్:** పోలీస్ క్రీడా మైదానం శనివారం క్రికెట్ సందడితో కళకళలాడింది. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు నిర్వహిస్తున్న లంబోధర ప్రీమియర్ లీగ్ (ఎల్పీఎల్) సీజన్-3 క్రికెట్ టోర్నమెంట్‌ను ఉరవకొండ అర్బన్ ఎస్సై జనార్ధన్ నాయుడు ఘనంగా ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమానికి క్రీడాకారులు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సందడి చేశారు. టోర్నమెంట్ ప్రారంభానికి ముందు ఎస్సై జనార్ధన్ నాయుడు ఆటగాళ్లతో పరిచయం ఏర్పరుచుకుని వారి జట్ల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం టాస్ నిర్వహించి పోటీలకు అధికారికంగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా బ్యాట్ పట్టి కొద్దిసేపు ఆటలో పాల్గొని క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎస్సై ఆటలో పాల్గొనడంతో మైదానంలో హర్షధ్వానాలు మార్మోగాయి. యువకులు ఆయనతో సెల్ఫీలు దిగుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై జనార్ధన్ నాయుడు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా అందిస్తాయని అన్నారు. గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించడమే నిజమైన క్రీడాస్ఫూర్తి అని పేర్కొన్నారు. ప్రతి ఆటగాడు క్రమశిక్షణతో ఆటను ఆడడంతో పాటు జట్టు భావనను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సీజన్‌లో మొత్తం ఐదు జట్లు పాల్గొంటుండగా, లీగ్ విధానంలో మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి జట్టు ప్రతిభ కనబరిచేందుకు సమాన అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్య అమలు చేయాలి

- ఏపీయుడబ్ల్యూజే డిమాండ్



**గుంతకల్,జూన్06.అక్షర టైమ్స్:- ప్రతినిధి గుమ్మనూరు హరి:** జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కొన్నేళ్లుగా అనంతపురం ఉమ్మడి జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో అమలు అవుతున్న ఉచిత విద్య ను ఈ సంవత్సరం అమలు చేయండని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు పయ్యావుల ప్రవీణ్, మహమ్మద్ ఆయుఫ్ ఆధ్వర్యంలో ఇవాళ కలెక్టర్ ఓ ఆనంద్ కు యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 25% సీట్లు పేద పిల్లలకు ఉచితంగా ఇవ్వాలన్న నిబంధన అమలు లో భాగంగా జర్నలిస్టుల పిల్లలకు అది వర్తింపజేయాలని కోరారు. ప్రతి సంవత్సరం కలెక్టర్ ఆదేశాలతో విద్యాశాఖ ఈ విషయం పై మెమో ఇస్తుందని తెలిపారు. మెమోను అధికారుల ద్వారా ప్రైవేట్ పాఠశాలలకు పంపాలని కోరారు. గత సంవత్సరం కలెక్టర్ గా ఉన్న వినోద్ కుమార్ విద్యా సంస్థల్లో రాయితీ కల్పిస్తూ మెమో ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే రిపోర్టర్లతో పాటు స్ట్రింగర్లుగా, కాంట్రిబ్యూటర్లుగా పనిచేస్తున్న వారికి ఒకటి, రెండు సంస్థల లో నామమాత్రపు గౌరవ వేతనం వస్తుంది. చాలా సంస్థలలో అది అందరి పరిస్థితి నెలకొంది. అనంతపురం జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో పిల్లల పాఠశాలల ఫీజులు చెల్లించే స్థితిలో జర్నలిస్టులు లేరు. ఈ జిల్లాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో జర్నలిస్టుల పిల్లల కు ఫీజుల్లో రాయితీ అమలయ్యేలా పెద్ద మనసుతో విద్యాశాఖ ను ఆదేశించగలని డిమాండ్ చేశారు వెంటనే అందుకు సంబంధించిన మెమో ఇచ్చి జర్నలిస్టుల పిల్లలకు ఈ ఏడాది పాఠశాలలు ప్రారంభం అయ్యే లోగా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మహమ్మద్ ఆయుఫ్, మహమ్మద్ రసూల్, ఆర్ వీ ఎస్ ప్రసాద్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు నాగేంద్ర నాథ్ రెడ్డి, యూనియన్ స్టేట్ కౌనిల్ సభ్యులు బాల రంగారెడ్డి, కేపీ కుమార్, చిన్న పత్రికల నాయకులు చౌదప్ప, చలపతి, సనప రామకృష్ణ, లోకరాజు తదితరులు పాల్గొన్నారు ఏపీయూడబ్ల్యూజే, అనంతపురం జిల్లా.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన నిర్వహకులకు శిక్షణా కార్యక్రమం

- పరిశుభ్రత, నాణ్యమైన ఆహారం, మెనూ అమలుపై అవగాహన
- వంటల పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు



**ముదిగుబ్బ,జూన్06.అక్షర టైమ్స్:** జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నిర్వహకులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించేందుకు పాటించాల్సిన విధానాలపై అధికారుల ద్వారా అవగాహన కల్పించారు. పాఠశాలలు ప్రారంభమైన వెంటనే పాఠశాల ఆవరణలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలను నాణ్యతతో కూడినవి ఉపయోగించి రుచికరంగా వండాలని సూచించారు. వంటకు ఉపయోగించే పాత్రలు శుభ్రంగా ఉండాలని, వంట సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అలాగే విద్యార్థులకు పరిశుద్ధమైన త్రాగునీటిని అందించడంతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన మధ్యాహ్న భోజన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహకుల మధ్య వంటల పోటీలను నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు వెంకటాచలపతి, రమణప్ప, ఎంఆర్సీ సిబ్బంది భారతి, అనిత, సీఎఆర్ఎంటీలు కృష్ణయ్య, నాగరాజు, శ్రీరాములు, నాగయ్య, సదాశివుడు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ పట్ల అప్రమత్తంగా ఉండండి

- టిడిపి క్యాడర్ కు ఎమ్మెల్యే కాలవ సూచన







**రాయదుర్గం,జూన్06.అక్షర టైమ్స్:** ఓటర్ల సవరణ జాబితాలో అర్హులైన ప్రతి ఓటరు పేరు తప్పక ఉండేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పార్టీ నాయకులకు సూచించారు. ప్రతి ఓటర్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఏ మాత్రం ఏమరుపాటు పనికిరాదని హెచ్చరించారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ యూనిట్ ఇన్చార్జులు, క్లస్టర్ ఇంచార్జిలు, మండల, పట్టణ పార్టీ కన్వీనర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా "ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ -2026" కార్యక్రమంపై వారికి దిశా నిర్దేశం చేశారు. ఎమ్మెల్యే కాలవ మాట్లాడుతూ, ఈనెల 15వ తేదీ నుండి జూలై 14 వ తేదీ వరకు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ నెల రోజుల పాటు బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటరు వివరాలను సమగ్రంగా పరిశీలించి అర్హులైన ఓటర్లను సవరణ జాబితాలో (హౌస్ మ్యాపింగ్) పొందుపరుస్తారని వివరించారు. సర్వే అధికారులు ఇంటింటికి వెళ్లినప్పుడు స్థానిక బూత్ లెవెల్ ఏజెంట్లు, యూనిట్ఇన్చార్జిలు వారితో కలిసి వెళ్లాలన్నారు. ఆయా ఇళ్లల్లో అర్హులైన ఓటర్ల వివరాలను వారికి అందజేసేలా చూడాలన్నారు. ఇందులో ఏమాత్రం అప్రమత్తంగా లేకపోయినా... ప్రత్యర్థి పార్టీలు మన ఓట్లను గల్లంతచేసి కుట్రలకు పాల్పడే అవకాశం లేకపోలేదని హెచ్చరించారు. ముఖ్యంగా కూటమి పార్టీలకు చెందిన, పార్టీ మద్దతుదార్ల, తటస్థదార్ల ఓటర్లను సవరణ జాబితాలో తప్పించకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇప్పుడు నిద్రపోతే ఎన్నికల్లో నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. ఈలోగా ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో చురుగ్గా పాలుపంచుకోవాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల పార్టీ అధ్యక్షులు కురుబ హనుమంతు, కాలవ సన్నన్న, వన్నారెడ్డి, కురుబ మల్లెన్న,క్లస్టర్ ఇంఛార్జీలు తలారి గంగాధర్, గోవింద్, హరిజన ఆనంద్, మారుతీ, పోరాళ్ల పురుషోత్తం, ఇనాయత్, వాల్మీకి సిద్ధప్ప, తదితరులు పాల్గొన్నారు.

## బొలెరో పికప్‌లో కూలీల ప్రమాదకర రవాణా..

- డ్రైవర్‌పై కేసు నమోదు, జరిమానా విధింపు
- దొరిగల్లు గ్రామం వద్ద ట్రాఫిక్ పోలీసుల తనిఖీలు
- కూలీలకు భద్రతా అవగాహన, డ్రైవర్‌కు కౌన్సెలింగ్ అర్బన్ సీఐ శివరాముడు





**ముదిగుబ్బ,జూన్06.అక్షర టైమ్స్:** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం దొరిగల్లు గ్రామం వద్ద శనివారం నిర్వహించిన వాహన తనిఖీలలో ఒక బొలెరో పికప్ వాహనంలో కూలీలను ప్రమాదకరమైన మరియు అసురక్షితమైన విధంగా తరలిస్తున్నట్లు అర్బన్ సీఐ శివరాముడు గుర్తించారు. వెంటనే వాహనాన్ని నిలిపివేసి, అందులో ప్రయాణిస్తున్న కూలీలకు సరుకు రవాణా వాహనాలలో ప్రయాణించడం వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ప్రాణ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కూలీలకు సూచించారు. సరుకు రవాణా వాహనాలు ప్రయాణికుల రవాణాకు అనుకూలం కావని, ఇటువంటి వాహనాల్లో ప్రయాణించడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అధికారులు వివరించారు. అలాగే వాహన డ్రైవర్‌కు ప్రయాణికుల భద్రతపై అర్బన్ సీఐ శివరాముడు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నిర్వహించారు. భవిష్యత్తులో ఇలాంటి ఉల్లంఘనలకు పాల్పడకుండా మోటార్ వాహన చట్టంలోని నిబంధనలను కచ్చితంగా పాటించాలని హెచ్చరించారు. కూలీలను ప్రమాదకర రీతిలో తరలించినందుకు సంబంధిత ట్రాఫిక్ నిబంధనల కింద కేసు నమోదు చేసి, వాహనంపై జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు తమ ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే విధంగా సరుకు రవాణా వాహనాల్లో ప్రయాణించకుండా జాగ్రత్త వహించాలని, రవాణా నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఇటువంటి ఉల్లంఘనలపై ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.

## అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సేవలు అందిస్తా



**తాడిమర్రి,జూన్06.అక్షర టైమ్స్:** తాడిమర్రి తహసీల్దారుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రెడ్డి లక్ష్మిని పలువురు బిజెపి నాయకులు శనివారం కలసి శు భాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా మండల బిజెపి కన్వీనర్ దేవర్ రామ్మోహన్ మండల ఉపాధ్యక్షుడు నర్సింపల్లి కృష్ణం నాయుడు కిసాన్ మోర్చ్ మెంబర్ బిల్లే చంద్ర, గోవిందు గంగప్ప పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు ఫ్లవర్ బొకే లను అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆశయాలను నెరవేర్చాలని వారు కోరారు, ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సేవలు అందాల చూస్తానని హామీ ఇచ్చారు

## తాడిమర్రి శాఖా గ్రాంథాలయములో జూన్ 6వ తేదీ వేసవి విజ్ఞాన శిబిరము ముగింపు కార్యక్రమం,బహుమతుల ప్రాధానం





**తాడిమర్రి,జూన్06.అక్షర టైమ్స్:** తాడిమర్రి శాఖా గ్రాంథాలయము నందు గ్రాంథాలయదికారి డి. శీనా నాయక్ అద్వర్యం లో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరలు ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా ఆర్. డి. టీ. టీచర్ శ్రీ సాకే రామకృష్ణ విధ్యార్ధిని, విధ్యార్థులతో ముగింపు సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా విజ్ఞానం నిల్వ ఉన్న దేవాలయలని విధ్యార్థిని, విధ్యార్థులు చిన్న వయసు నుండే వేళ్ళి అక్కడ ఉండే విజ్ఞానాన్ని సముపార్జించుకొని ఉన్నతంగా ఎదగాలని వక్తలు కోనియాడరు విధ్యార్థి దశలో గ్రాంథాలయములం నావకు చుక్కానివలే భవిష్యత్తుకు బాటలు వేస్తాయాని గ్రాంథాలయదికారి తేలిపారు అనంతరం వేసవి విజ్ఞాన శిబిరములొ నిర్విహించిన చిత్రలేఖనం,వకృత్వ,వ్యాసరచన, కథలు చేప్పించడం క్రీడ పోటీలు వంటి మెదలగు పోటీలలో గేలుపోశీదిన విధ్యార్థిని,విధ్యార్థలకు ముఖ్య అతిథులచేత బహుమతులను ప్రాధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిది ఆర్. డి. టీ. టీచర్ రామకృష్ణ గారు గ్రాంథాలయదికారి మరియు విధ్యార్థిని, విధ్యార్థులు గ్రాంథాలయ పాఠకులు మండల ప్రజలు పాల్గొన్నారు.

## ముదిగుబ్బ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా తరగతుల ఘన ముగింపు

- 40 రోజులపాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు
- పుస్తక పఠన అలవాటుపై అతిథుల సూచనలు





**ముదిగుబ్బ,జూన్06.అక్షర టైమ్స్:** ముదిగుబ్బ శాఖా గ్రంథాలయంలో ఏప్రిల్ 28 నుంచి జూన్ 6 వరకు 40 రోజులపాటు నిర్వహించిన వేసవి విజ్ఞాన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. గ్రంథాలయ అధికారి మూడే బొజ్జే నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి టీడీపీ మండల కన్వీనర్ తుమ్మల మనోహర్, మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) రమణప్ప, యోగా ఉపాధ్యాయిని ప్రభావతి, ఉపాధ్యాయుడు విజయభాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రార్థనా గీతంతో సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల మనోహర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయస్సు నుంచే గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయ అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలను సమకూర్చేందుకు దాతగా తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఇతర అతిథులు మాట్లాడుతూ పుస్తకం మనిషికి మంచి మిత్రమని, "చినిగిన చొక్కా అయినా తొడుక్కో -- ఒక మంచి పుస్తకం కొనుక్కో" అనే నానుడి పుస్తకాల ప్రాముఖ్యతను తెలియజేస్తుందని పేర్కొన్నారు. పుస్తకాలు అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని, నేటి చరిత్రను భావితరాలకు అందించే విలువైన సాధనం పుస్తకమని వివరించారు. చిన్నప్పటి నుంచే పుస్తక పఠన అలవాటును పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. వేసవి విజ్ఞాన శిక్షణా తరగతుల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మూడే బొజ్జే నాయక్, స్థానిక నాయకులు నారాయణస్వామి, చరణ్, పాత్రికేయులు, పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

## పామిడిలో ఘనంగా బ్రూస్లీ తైక్వాండో అకాడమీ సమ్మర్ క్యాంపు ముగింపు వేడుకలు



**పామిడి,జూన్06.అక్షర టైమ్స్:** స్థానిక పామిడిపట్టణంలోని శ్రీసత్య బ్రూస్లీ తైక్వాండో అకాడమీ సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి పామిడి ఎస్సై రాఘవేంద్రప్ప, మరియు శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ సీఈఓ సంతోష్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పిల్లలకు తైక్వాండో నేర్చుకోవడం వల్ల వచ్చే ఉపయోగాల గూర్చి తెలిపారు. టైక్వాండో మాస్టర్ మాస్టరు తులసిరామంను అభినందించారు.అనంతరం తైక్వాండో క్రీడాకారులకు సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## రామ కోటి పుస్తకాలు పంపిణి చేసిన (సరస్వతి)



**పామిడి,జూన్06.అక్షర టైమ్స్:** స్థానిక పామిడి పట్టణంలోని మడికట్ల ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం రామకోటి పుస్తకాలు భక్తులకు సరస్వతి ఆధ్వర్యంలో పంపిణి చెయ్యడం జరిగింది. ఈకార్యక్రమంలో పట్రా పుల్లయ్య అధ్యక్షులుగా, ముఖ్యఅతిధిగా వ్యక్తిత్వ వికాస నిపుణులు లీలామనోహర్, సభాఉపన్యాసులుగా ఆర్ ఎస్ ఎస్ నాయకులు జోజెడే కుమార్, దస్తకర్ పవన్,సుంకన్న, కుమార్, రవి, దామోదర్ రెడ్డి, రాము, నారాయణస్వామి,రామ్మోహన్, వెంకటరామిరెడ్డి, రవితేజ, కృష్ణ, యజ్ఞసాయి, మంజునాథ్, హరికృష్ణ, చంద్ర కళ, పద్మ, లక్ష్మీదేవి పాల్గొని రామ కోటి మీద తమ అభిప్రాయాలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో దేవాలయ పురోహితులు, అధ్యాత్మకచింతన కార్యకర్తలు, భక్తాదులు. మహిళలు పాల్గొని భక్తి పార వస్యం పొందారు.అందరు ముక్త కంఠంతో మడికట్ల ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని తొడ్పాటు అందిస్తామని ప్రతిజ్ఞ తెలిపారు.

## జిల్లేడు బండ ప్రాజెక్టు నిర్వాసిత రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి : సీపీఐ డిమాండ్

- ప్రాజెక్టు పనులను పునఃప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి చల్లా శ్రీనివాసులు హెచ్చరిక





**ముదిగుబ్బ,జూన్06.అక్షర టైమ్స్:** ముదిగుబ్బ మండల పరిధిలో గుడ్డంపల్లి తాండ సమీపంలో నిర్మాణంలో ఉన్న జిల్లేడు బండ ప్రాజెక్టు కారణంగా భూములు కోల్పోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ పార్టీ ముదిగుబ్బ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతపురంలో విలేకరులతో మాట్లాడిన ఆయన, ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులు ఎన్నో సంవత్సరాలుగా నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. సత్యసాయి జిల్లాలోని ముదిగుబ్బ, బుక్కపట్నం మండలాల పరిధిలోని పలు గ్రామాలకు సాగునీరు, తాగునీరు అందించాలనే లక్ష్యంతో 2020లో అప్పటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సుమారు రూ.680 కోట్ల అంచనా వ్యయంతో 2.5 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో జిల్లేడు బండ ప్రాజెక్టును ప్రారంభించిందన్నారు. అయితే ఇప్పటివరకు కేవలం రూ.150 కోట్ల మేర మాత్రమే ఖర్చు చేసి, గత మూడు సంవత్సరాలుగా పనులను పూర్తిగా నిలిపివేశారని పేర్కొన్నారు. ప్రాజెక్టు పనులు మధ్యలోనే ఆగిపోవడంతో పాటు భూములు కోల్పోయిన రైతులకు నేటికీ ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం చెల్లించకపోవడం దురదృష్టకరమని చల్లా శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నిర్మాణం కారణంగా పలువురు రైతులు తమ జీవనాధారాన్ని కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటీవల రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ తదితరులు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడికి జిల్లేడు బండ ప్రాజెక్టు పరిస్థితిని వివరించి, పనులను పునఃప్రారంభించాలని కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రాజెక్టు దుస్థితి, నిర్వాసిత రైతుల సమస్యలపై పత్రికల్లో తరచూ కథనాలు వస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. అందువల్ల కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రాజెక్టు నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించడంతో పాటు భూములు కోల్పోయిన రైతులకు తగిన నష్టపరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే, సీపీఐ పార్టీ మరియు రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వాసిత రైతులతో కలిసి సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని చల్లా శ్రీనివాసులు హెచ్చరించారు.

## ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించాలి: గ్రామస్తుల ఆందోళన

- మహా ప్రభో... ఉపాధి హామీ పనులు పెట్టండి అంటూ రోడ్డెక్కిన నల్లయకుంటపల్లి గ్రామ ప్రజలు
- పార్టీల వర్గపోరు కారణంగా పనులు నిలిచిపోయాయంటూ ఆరోపణలు -- ఉపాధి పనుల కోసం రోడ్డెక్కిన మహిళలు, గ్రామస్తులు



**ముదిగుబ్బ,జూన్06.అక్షర టైమ్స్:** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలంలోని నల్లయకుంటపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు, మహిళలు రోడ్డుపైకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో ఉపాధి హామీ పనులు లేకపోవడం వల్ల తమకు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, గ్రామంలో రాజకీయ పార్టీల మధ్య వర్గపోరు కారణంగా ఉపాధి హామీ పనులు నిలిచిపోయాయని ఆరోపించారు. గతంలో కొనసాగిన పనులు అకస్మాత్తుగా ఆగిపోవడంతో రోజువారీ కూలి పనులపై ఆధారపడే కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు ఉపాధి హామీ పనులు జీవనాధారంగా మారాయని, పనులు లేకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. నిరసనలో పాల్గొన్న మహిళలు "మహా ప్రభో... మాకు పనులు కల్పించండి", "ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించాలి", "రాజకీయాలకు మా బతుకులను బలి చేయొద్దు" అంటూ నినాదాలు చేశారు. గ్రామంలో ఉన్న అర్హులైన కార్మికులందరికీ ఉపాధి హామీ పథకం కింద పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామ ప్రజలు అధికారులను కోరుతూ, రాజకీయ విభేదాలను పక్కనబెట్టి పేదల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పనులను తక్షణమే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో పరిస్థితిని పరిశీలించి, పనులు నిలిచిపోవడానికి గల కారణాలను తెలుసుకుని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ కి సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# రోజ్‌మేరీతో ఇన్ని లాభాలా ఆరోగ్యానికి బూస్ట్,
# జుట్టు, చర్మం అందం రెట్టింపు






సెలబ్రిటీల మెరిసే చర్మం రహస్యం బయటపడింది. ఈ నూనెను ఉపయోగించడం వల్ల మీ చర్మం కూడా ప్రకాశవంతంగా ఉంటుంది. చాలా మంది బాలీవుడ్ నటీమణులు రోజ్మేరీ ఆయిల్ ను ఉపయోగిస్తారని తెలిసింది. తద్వారా ఎంత మేకప్ వేసుకున్నా వారి చర్మం ఎల్లప్పుడూ తాజాగా, స్పష్టంగా ఉంటుందని చెబుతున్నారు. మీరు రోజ్మేరీ నూనెను మీ ముఖం మీద, మీ జుట్టుకు కూడా ఉపయోగించవచ్చు అంటున్నారు బ్యూటీషియన్లు. రోజ్మేరి ఆయిల్ ఉపయోగాలేంటో ఇక్కడ తెలుసుకుందాం... ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు. ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు.

**1 / 5**


రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది.

**2 / 5**

ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి. ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి.

**3 / 5**

ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది. ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను



తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది.

4 / 5

రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది. రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది

## ఉదయాన్నే ఈ 3 లక్షణాలు కనిపిస్తున్నాయా..?
# వామ్మో.. పెను ప్రమాదంలో పడుతున్నట్లే..

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటం అనేది ఒక సాధారణ సమస్య.. అయితే దాని లక్షణాలు చాలా బాధాకరంగా ఉంటాయి. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, నడుము దిగువ భాగంలో లేదా పొత్తికడుపులో తీవ్రమైన నొప్పి, మూత్రంలో మంట, అవరోధం, వాంతులు, వికారం మొదలైన లక్షణాలు కనిపిస్తాయి. అదే సమయంలో, దాని కొన్ని లక్షణాలు ఉదయం కూడా కనిపిస్తాయి, వీటిని పొరపాటున కూడా విస్మరించకూడదు. శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో.. మూత్రపిండాలు (కిడ్నీలు) ఒకటి.. ఇవి ముఖ్యమైన విధులను నిర్వహిస్తాయి.. రక్తాన్ని ఫిల్టర్ చేయడం ద్వారా శరీరం నుండి విషాన్ని తొలగించడంలో మూత్రపిండాలు సహాయపడతాయి. కానీ కొన్నిసార్లు కొన్ని రసాయనాలు పేరుకుపోవడం వల్ల, చిన్న స్ఫటికాలు ఏర్పడటం.. అంటే మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడటం ప్రారంభిస్తాయి.. ఇది చాలా తీవ్రమైన సమస్యలను కలిగిస్తుంది. మూత్రపిండాలలో రాయి ఉన్నప్పుడు, దాని లక్షణాలు మన శరీరంపై కనిపిస్తాయి. ముఖ్యంగా ఉదయం, మన శరీరం మూత్రపిండాల్లో రాళ్లకు సంబంధించిన అనేక లక్షణాలను చూపుతుంది. అయితే.. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే.. ఉదయం పూట కొన్ని లక్షణాలు కనిపిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే ఎక్కువగా కనిపించే 3 లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకోండి..


**ఉదయం నిద్ర లేచినప్పుడు తీవ్రమైన వెన్ను నొప్పి లేదా నడుము నొప్పి..**

మూత్రపిండాల్లో రాళ్లకు అత్యంత సాధారణమైన.. ప్రారంభ లక్షణం నడుము లేదా వీపులో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి. సాధారణంగా ఈ నొప్పి ఒక వైపు, కుడి లేదా ఎడమ వైపు ఎక్కువగా ఉంటుంది.. కొన్నిసార్లు ఇది కడుపు నుంచి తొడల వరకు వ్యాపిస్తుంది. ఉదయం నిద్ర లేచిన వెంటనే ఈ నొప్పి ఎక్కువగా అనిపిస్తుంది, ఎందుకంటే ఉదయం శరీరం చాలా సేపు ఒకే స్థితిలో ఉంటుంది.. మూత్రాశయం నిండి ఉంటుంది. మూత్రపిండాల్లో రాళ్ల నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. ఎంతగా అంటే ఆ వ్యక్తికి త్వరగా ఉపశమనం లభించదు..

**ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం**

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం అనిపించవచ్చు. మూత్రపిండాల్లో రాయి మూత్ర నాళంలో ఇరుక్కుపోయినప్పుడు ఇది జరుగుతుంది. దీనివల్ల మూత్ర విసర్జన చేస్తున్నప్పుడు తీవ్రమైన మంట, అడపాదడపా మూత్ర విసర్జన లేదా మూత్రాశయాన్ని పూర్తిగా ఖాళీ చేయలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అటువంటి పరిస్థితిలో, కొన్నిసార్లు మూత్రంలో స్వల్ప రక్తం లేదా దుర్వాసన రావచ్చు. దీనివల్ల ఇన్ఫెక్షన్ కూడా రావచ్చు. మీరు రోజూ ఇలాంటి సమస్యను ఎదుర్కొంటుంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

**వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించడం**




ఉదయం, కిడ్నీలో రాళ్ల కారణంగా వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించవచ్చు. కిడ్నీలో రాళ్లు శరీర డీటాక్స్ వ్యవస్థను ప్రభావితం చేస్తాయి.. దీని కారణంగా ఉదయం నిద్రలేచిన వెంటనే వాంతులు లేదా వికారం అనిపిస్తుంది. ఇది సాధారణంగా నొప్పి లేదా ఇతర లక్షణాలతో జరుగుతుంది. చాలా మందికి శరీరంలో తల తిరగడం, అలసట, భారంగా అనిపించవచ్చు.

**ఇలా అనిపిస్తే ఏమి చేయాలి..**

ఇది సాధారణమే కావచ్చు. కానీ మీరు తెల్లవారుజామున 2 నుండి 3 రోజులు నిరంతరం అలాంటి లక్షణాలను చూస్తుంటే, దానిని విస్మరించవద్దు. అటువంటి పరిస్థితిలో, వెంటనే వైద్యుడిని సంప్రదించి తనిఖీ చేయించుకోండి. వారు చెప్పిన సలహాలు సూచనలను పాటించండి..

# థైరాయిడ్ రోగులు తప్పక తీసుకోవల్సిన ఆహారాలు ఇవే..!




థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి. థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే ఈ కింది.. థైరాయిడ్.. ఇదొక ప్రాణాంతకమైన ఆరోగ్య సమస్య. సకాలంలో గుర్తిస్తే వైద్యపరంగా చికిత్స చేయవచ్చు. కానీ ఆలసత్వం చేస్తే అది క్యాన్సర్‌గా మారే ప్రమాదం లేకపోలేదు. థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి. థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే ఈ కింది 6 ఆహారాలు తప్పక తీసుకోవాలి..

**థైరాయిడ్ ఉన్నవారు ఏమి తినాలి?**

**సాల్టెడ్ నట్స్**

బ్రెజిల్ నట్స్, మకాడమియా నట్స్, హాజెల్ నట్స్.. వీటిల్లో సెలీనియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన థైరాయిడ్ పనితీరుకు ఉపయోగపడుతుంది. వీటన్నింటినీ కలిపి రోజంతా స్నాక్స్ మాదిరి ప్యాకెట్‌లో నిల్వ చేసి.. అప్పుడప్పుడు తీసుకోవచ్చు.

**కాల్చిన చేపలు**

చేపలలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, సెలీనియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఇన్‌ఫ్లమేటర్ తగ్గించడంలో సహాయపడతాయి. కాల్చిన సాల్మన్, కాడ్, సీ బాస్, హాడాక్, పెర్చ్‌లను భోజనంలో తినవచ్చు. ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలు.. పోషించలేక దొంగగా మారిన మొగుడు! టిష్యూ వాడే వారికి అలర్ట్.. ఇవి ఎంత డేంజరో తెలుసా? ఇంటి కిటికీలో నుంచి రూ.500 నోట్ల వర్షం.. రోడ్డు ఇంజనీర్ అరెస్ట్! స్టార్టప్ కంపెనీలో %జనూ%గా 'శునకం' నియామకం.. సీటు కూడా కావాలట!

**పాల ఉత్పత్తులు**

పెరుగు, ఐస్ క్రీం, పాలు వంటి పాల ఉత్పత్తులలో మంచి మొత్తంలో అయోడిన్ ఉంటుంది. థైరాయిడ్ గ్రంథులు పెరగకుండా నిరోధించడానికి అయోడిన్ అవసరం.

**గుడ్లుజి**

గుడ్లలో సెలీనియం, అయోడిన్ రెండూ మంచి మొత్తంలో ఉంటాయి. గరిష్ట ఆరోగ్య ప్రయోజనాల కోసం మొత్తం గుడ్డును తీసుకోవడం మంచిది. ఎందుకంటే పచ్చసొనలో ఎక్కువ పోషకాలు ఉంటాయి.

**క్యాబేజీ, బ్రోకలీ**

బ్రోకలీ, కాలీఫ్లవర్, క్యాబేజీ, చైనీస్ క్యాబేజీ వంటి మొదలైన కూరగాయలు థైరాయిడ్ సమతుల్యతకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

**పండ్లు**

థైరాయిడ్‌ను సమతుల్యంగా ఉంచడానికి అయోడిన్‌తో పాటు సెలీనియం, విటమిన్ డి కూడా అవసరం. దీనితో పాటు పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు కూడా చాలా ముఖ్యమైనవి. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## చికెన్ బిర్యానీ ఇష్టమా.. లేజీ గర్ల్ రెసిపీని ట్రై చేయండి.. తక్కువ సమయంలోనే రెడీ..



సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే తయారవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు . కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఈ రుచికరమైన బిర్యానీని ఆస్వాదించవచ్చు వంటగదిలో గంటల తరబడి గడపడం ఇష్టపడని వారిలో మీరు కూడా ఒకరా? అయినా సరే బిర్యానీ తినడం అంటే ఇష్టమా.. అయితే ఇది మీ కోసమే.. సోషల్ మీడియాలో వైరల్ అయిన 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే సిద్ధమవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు. కుటుంబ సభ్యులతో కలిసి ఈ టేస్టీ టేస్టీ బిర్యనీని హ్యాపీగా ఆస్వాదించవచ్చు. ఈ వైరల్ అవుతున్న వీడియో ప్రకారం ఈ చికెన్ బిర్యానీ రెసిపీ ఆరుగురికి సరిపోతుంది. కనుక బిర్యానీ తినాలనిపిస్తే ఈ చికెన్ బిర్యనీని ట్రై చేయండి.. మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఈ బిర్యానీ రుచిని ఆనందించండి.

**చికెన్ బిర్యానీకి కావలసిన పదార్థాలు:**

చికెన్ బ్రెస్ట్- 2 వర్కింగ్ ఉమెన్ కోసమే ఈ సింపుల్ టిప్స్ .. ఈజీగా వంట చేసుకోండి.. లేటుగా అయినా లేటెస్ట్‌గా.. అరుదైన ఆ అతిథులను చూసేందుకు క్యూ..! ఎక్కువ సేపు కూర్చుంటున్నారా ఎన్ని వ్యాధులకు వెల్కమ్ చెబుతున్నారా ఈ యోగానాలతో వెర్టిగో (తలతిరగడం) సమస్యకు చెక్ పెట్టండి.. బాస్మతి బియ్యం- 3 కప్పులు బంగాళాదుంప- 2 టమోటా- 2 అల్లం-వెల్లుల్లి పేస్ట్- 1 టేబుల్ స్పూన పచ్చి మిరపకాయలు- 5 బిర్యానీ మసాలా (మీకు నచ్చినది)- 1 ప్యాకెట ఉప్పు- రుచికి సరిపడా కారం- 1 స్పూన్ పసుపు 1/2 స్పూన్ దాల్చిన చెక్క- కొంచెం యాలకులు- 4 వెన్న- 1 టేబుల్ స్పూన పెరుగు- 2 టేబుల్ స్పూన్ పుదీనా- కొంచెం కొత్తిమీర- కట్ట వేయించిన ఉల్లిపాయలు- 1 కప్పు మసాలా దినుసులు- 1 టేబుల్ స్పూన్ బిర్యానీ ఆకు- 1

**తయారీ విధానం:**

1. ముందుగా ఉల్లిపాయలను సన్నగా నిలువుగా కోసి.. అవి క్రిస్పీగా, ముదురు గోధుమ రంగులోకి వచ్చే వరకు వేయించి పక్కన పెట్టుకోండి.
2. ఇప్పుడు బియ్యాన్ని శుభ్రంగా కడిగి.. మసాలా దినులుసులు, బిర్యానీ ఆకు వేసి నానబెట్టండి. తర్వాత చికెన్ బ్రెస్ట్, బంగాళాదుంపలు ,టమోటాలను ముక్కలుగా కోయండి.
3. మందపాటి పాన్ తీసుకుని స్టవ్ మీద పెట్టి దానిపై నూనె రాసి, అల్లం-వెల్లుల్లి పేస్ట్, మిరపకాయలు వేసి, టమోటాలు వేసి మెత్తబడే వరకు వేయించాలి.
4. ఇప్పుడు చికెన్, బంగాళాదుంపలు, పెరుగు, బిర్యానీ మసాలా, సుగంధ ద్రవ్యాలు, మసాలా దినుసులు వేసి బాగా కలిపి కనీసం 15 నిమిషాలు వేయించాలి. ఇలా చేయడం వలన పదార్థాలు పూర్తిగా కలిసిపోతాయి.
5. ఇప్పుడు మరిగించిన బియ్యం మీద బిర్యానీ మసాలా చల్లి వేడి నీరు పోసి బియ్యం 80 శాతం ఉడికిన తర్వాత దింపేయ్యండి.
6. ఇప్పుడు పాన్ లో చికెన్ టొమాటో మసాలా మిశ్రమం వేసి పచ్చి మిరపకాయలు, వేయించిన ఉల్లిపాయల ముక్కలు చల్లి.. పైన ఉడికించిన అన్నం వేయండి.
7. ఆపై ఈ మిశ్రమంపై బిర్యానీ మసాలా, ఫుడ్ కలర్, వెన్న మిశ్రమాన్ని వేసి దానిమీద బటర్ పేపర్ వేసి కవర్ చేయండి. దాదాపు 15 నిమిషాలు ఉడికించండి. అంతే సింపుల్ గా చికెన్ బిర్యానీ రెడీ.. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియా యూజర్స్ ని ఓ రేంజ్ లో షేక్ చేస్తోంది. ముఖ్యంగా బిర్యానీ లవర్స్ ని తెగ ఆకట్టుకుంటుంది

## మీరూ మామిడి పండు తిన్నాక టెంక పడేస్తున్నారా? ఆగండాగండీ..



పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ మామిడి పండ్లు తినడానికి ఇష్టపడతారు. మామిడి పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కానీ మామిడి పండు తిన్న తర్వాత దాని టెంక మనం పడేస్తుంటాం.. కానీ మీకు తెలుసా? మామిడి విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయట. ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. మామిడి పండ్లలో రాజు. పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ దీన్ని తినడానికి ఇష్టపడతారు. మామిడి పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కానీ మామిడి పండు తిన్న తర్వాత దాని టెంక మనం పడేస్తుంటాం.. కానీ మీకు తెలుసా? మామిడి విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయట. ఆయుర్వేద నిపుణుల ప్రకారం మామిడి పండు విత్తనాలను ఆరోగ్యానికి ప్రభావవంతమైన మూలికగా భావిస్తున్నారు. ఆరోగ్యానికి ఈ విత్తనాలు ఎలా ఉపయోగపడతాయో ఇక్కడ తెలుసుకుందాం.. మనం సాధారణంగా మామిడి గుజ్జును తినేసి, దాని టెంకను పారేస్తాం. కానీ దాని నుంచి తయారుచేసిన పొడికి చాలా వ్యాధులను నయం చేసే శక్తి ఉందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.

## యూరియా,డిఏపి అమ్మకాలు ఏపీ ఎయిమ్స్ విధానంలో చేపట్టండి..

**- వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మానాయక్**



**ధర్మవరం,జూన్06.అక్షర టైమ్స్:** యూరియా,డిఏపి అమ్మకాలు ఏపి ఎయిమ్స్ విధానములోనే చేపట్టాలని సహాయ సంచాలకులు లక్ష్మానాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎరువుల దుకాణ యజమానులతో సమావేశాన్ని నిర్వహించి వారికి తగిన సూచనలు, సలహాలను ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎరువులను ఎం ఆర్ పి ధరలకు మాత్రమే అమ్మాలని ఆదేశించారు.స్టాక్ రిజిస్టర్ లో ఉన్న నిలువ, భౌతిక నిల్వలు వ్యత్యాసం ఉండకూడదన్నారు. ఎరువుల అమ్మకాలు జరిగిన వెంటనే డిపిటి, పెయిన్స్ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. పురుగు మందులు , ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు. రైతులు కూడా తప్పనిసరిగా కొనుగోలు చేసిన విత్తనాలు, పురుగు మందులు , రసాయన ఎరువులకు బిల్లులు తీసుకోవాలని సూచించారు. ఈ ఖరీఫ్ పంట సీజన్ నుండి యూరియా, డిబిటి ఎరువులు ఏపీ పోర్టల్ ద్వారా నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ విధానంలో పంట సాగుచేసి, పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే యూరియా, డిఏపి అమ్మవలసిందిగా సూచించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముస్తఫా పాల్గొన్నారు.

## పంట పొలాల్లో ఎలుగుబంటి సంచారం - ఆందోళనలో గ్రామస్థులు




**ఉరవకొండ,జూన్06.అక్షర టైమ్స్:** మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో ఎలుగుబంటి సంచారం రైతులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తోంది. గత కొద్ది రోజులుగా గ్రామ పరిసర ప్రాంతాల్లోని పంట పొలాలలో ఎలుగుబంటి తిరుగుతున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. పలుచోట్ల ఎలుగుబంటి అడుగుజాడలు కనిపించడంతో రైతులు అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు గ్రామానికి చేరుకుని పంట పొలాలలో పరిశీలనలు నిర్వహించారు. ఎలుగుబంటి సంచరించిన ఆనవాళ్లను గుర్తించిన అధికారులు, త్వరలోనే దానిని బంధించి అటవీ ప్రాంతానికి తరలిస్తామని తెలిపారు. ఎలుగుబంటి భయంతో రైతులు పొలాలకు వెళ్లేందుకు సైతం భయపడుతున్న పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వ్యవసాయ పనులకు వెళ్లడం కష్టంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజల భద్రత దృష్ట్యా అటవీశాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ఎలుగుబంటిని పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు. అధికారులు గ్రామ ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, ఎలుగుబంటి కనిపించిన వెంటనే సమాచారం అందించాలని తెలిపారు.